పెద్దకథ

# యోగి

ఆర్వీ రమణప్రసాద్

"అప్పుడు ఎవరూ ఊహించని రీతిలో ఒక విచిత్రం జరిగింది ప్రభూ! ఉన్నట్లుండి ఆ గదిలో మెరుపు మెరిసినట్లయింది. ఆ కాంతి చూడలేక మేమందరం కళ్ళు మూసుకున్నాం. తిరిగి మేము కనులు తెరచి చూసేసరికి చనిపోయేడనుకుంటున్న అతను లేచి నిలబడి వున్నాడు! అతని కళ్ళలో ఏదో అనూహ్యమైన శక్తి! అతని శిరస్సు వెనుక ఒక కాంతి చక్రం!! అది ఒక అద్భుత దృశ్యం! అది యింద్రజాలమో మరే జాలమో అర్థం కాలేదు మాకు. మళ్ళీ అతన్ని చంపాలని చేతిలో కత్తి పైకెత్తబోయాను కాని నాలో ఏదో తెలీని నిస్సత్తువ! చేష్టలుడిగి అతన్నే చూడసాగాం. మాతో బాటు ఆ దృశ్యాన్ని కొనవూపిరితో వున్న అతని భార్య కుమారుడు కూడా చూసారు. వారి కళ్ళు ఆనందంతో మెరిసిపోయాయి! ఇద్దరూ చేతులెత్తి అతనికి నమస్కరించి తృప్తిగా ప్రాణాలు విడిచారు.

అతనివేమీ గమనించినట్టే లేదు. అతని కళ్ళు మా శరీరాల్నీ గది గోడల్నీ కూడా చీల్చుకుని ఎక్కడో ఏదో చూస్తున్నట్టుగా వున్నాయ్! ఆ చూపుల్లో వర్ణించనలవి కాని ప్రశాంతత! నెమ్మదిగా గది బయటికి నడిచాడతను. అతను గది దాటి వెళ్ళిన పది నిమిషాల వరకు మాకా విభ్రాంతి తగ్గలేదు. ఆ తర్వాత తేరుకుని గబగబా అతన్ని వెదకడానికి కారులో బయల్దేరాం! పోలీస్ స్టేషన్ వైపు వెళ్తున్నాడేమోనని మొదట టౌన్ వేపుగా వెళ్ళాం. కాని మైలుదూరం వెళ్ళినా అతను కనబడలేదు. కారు వెనక్కి తిప్పి వూరి పొలిమేరలు దాటి హైవే వెంబడి వెదకసాగాం. అయిదు కిలోమీటర్ల దూరం వెళ్ళేక మా అన్వేషణ ఫలించింది. అతను కనిపించాడు! ఈ ప్రపంచంతో తనకేం సంబంధం లేనట్టుగా నడుచు కుంటూ వెళ్ళిపోతున్నాడతను... ఆ హైవే మీదుగా! అంత స్వల్ప వ్యవధిలో అంత దూరం ఎలా నడిచాడో అర్థం కాలేదు మాకు! అతన్ని దాటి కారుని పోనిచ్చి వెనక్కి తిరిగి చూసాం. మళ్ళీ అతని కళ్ళలో అదే అనూహ్యమైన శక్తి! అతని శిరస్సు వెనుక అదే కాంతి చక్రం!! మాకెందుకో గుండె దడదడా కొట్టుకో సాగింది. భయంతో ఒళ్ళంతా చెమటలు పట్టేశాయ్. కారుని వెనక్కి తిప్పుకుని యిక్కడికొచ్చేశాం"

చెప్పడం ముగించాడతను.

అతను చెప్పిందంతా విన్నాడు ప్రభుదాస్.

అది ఒక విశాలమైన హోలు. కాని పురాతనమైనది. గోడలన్నీ మాసిపోయి మట్టి కొట్టుకుపోయి వున్నాయ్. నేలమీద, గోడమీద అక్కడక్కడా పెచ్చులు కూడా వూడిపోతున్నాయ్. హోలంతా ఆల్కహోల్ వేపర్స్‌తో కూడిన సిగరెట్ పొగ మేఘాలు వ్యాపించి వున్నాయ్. అలవాటు లేని వాళ్ళకయితే ఆ వాసనకి వెంటనే వాంతి వచ్చేస్తుంది. హోల్లో ఒక మూల ఒక చెక్క టేబిల్ దాని వెనక ఒక కుర్చీ వున్నాయ్. ఆ కుర్చీలో ఆసీనుడయి వున్నాడు ప్రభుదాస్. టేబిల్‌మీద సగం ఖాళీ చేసిన విస్కీ సీసా, గ్లాసులో సగం వరకు మాత్రమే కన్పిస్తున్న విస్కీ, టేబిల్ నిండా పడి వున్న సిగరెట్ పీకలు... అతనే స్థితిలో వున్నాడో అడక్కుండానే చెబుతున్నాయ్. అతని కెదురుగా చేతులు కట్టుకుని నిలబడి వున్నారు ముగ్గురు వ్యక్తులు... అతని అనుచరులే వాళ్ళందరూ. వాళ్ళలో మధ్య నిలబడిన వ్యక్తే యింతవరకు మాట్లాడింది.

"నువ్వు చెప్పిందంతా నమ్మమంటావా?" ప్రభుదాస్ గొంతు అంత మైకంలోనూ నిశితంగా ప్రశ్నించింది. అతని కళ్ళు మండుతున్న నిప్పుకణికల్లా వున్నాయ్.

"అవును ప్రభూ! అతను చెప్పింది ముమ్మాటికీ నిజం! కావాలంటే రేపు పేపర్లో వస్తోందీ వార్త! మీరే చూడండి!" చటుక్కున అన్నాడు ఆ ముగ్గురిలో యింకొక వ్యక్తి. అన్నాక తనలో తాను ఆశ్చర్యపోయాడు. పేపర్లో ఈ వార్త రాబోతోందని ఎలా చెప్పగలిగేనా అని!

ప్రభుదాస్ ఏం మాట్లాడలేదు. టేబిల్ సొరుగు లాగి రివాల్వర్ ఒకటి బయటికి తీసాడు.

అనుచరులు ముగ్గురికీ పై ప్రాణాలు పైనే పోయాయ్. మరి కొన్ని సెకన్లలో తమ జీవితాలు ముగిసిపోతున్నాయని అనుకున్నారు ముగ్గురూ. అయినా తాము చేసేదేం లేదు. ఆ వృత్తిధర్మం అలాంటిది. అప్పగించిన పని సక్రమంగా చేసుకురాకపోతే బాస్ చేతుల్లో చావు తప్పదు. ప్రభుదాస్ గురి తప్పించుకుని హోలు బయటికి వెళ్ళడం కష్టం. అథవా వెళ్ళినా అక్కడ గుమ్మం బయట కాపలా కాస్తుండే మిగిలిన అనుచరుల నుండి తప్పించుకోడం మాత్రం అసాధ్యం. అందుకే దేవుడిమీద భారం వేసి ముగ్గురూ అలా శిలా విగ్రహాల్లా నించుండిపోయారు.

చేతిలో వున్న రివాల్వర్‌ని పరిశీలిస్తున్నట్టుగా అటూ యిటూ తిప్పి చూస్తున్నాడు ప్రభుదాస్. కొంతసేపు పోయాక అనుచరుల వంక చూసాడు. తిరిగి ఏదో ఆలోచించుకున్న వాడిలా రివాల్వర్‌ని సొరుగులో పడేశాడు. టేబిల్‌మీదున్న విస్కీగ్లాసుని రెండుచేతుల్తోనూ గుండ్రంగా తిప్పుతూ ఏదో ఆలోచనలో మునిగిపోయాడు.

అనుచరులు ముగ్గురూ తేలిగ్గా వూపిరి తీసు



కున్నారు. అయినా వారిని భయం పూర్తిగా వీడలేదు. కారణం? ప్రభుదాస్ చాల మూడీమాన్... ఎప్పుడెలా ప్రవర్తిస్తాడో అతనికే తెలీదు.

"అరగంట గడిచింది!

అతను అనుమతిస్తే వెళిపోదామని నించున్నారు ముగ్గురూ. కాని అతనేం మాట్లాడలేదు. అతన్ని మాట్లాడిస్తే పరిస్థితి ఏ విధంగా వికటిస్తుందోనని వాళ్ళు కూడా మాట్లాడే ధైర్యం చెయ్యలేదు. చివరికి ఎలాగో మొదట మాట్లాడిన వ్యక్తే ధైర్యం చేసి గొంతు పెగుల్చుకున్నాడు.

"ప్ర...భూ..."

"మీరు వెళ్ళొచ్చు" తలెత్తకుండానే అనుమతిచ్చేడు ప్రభుదాస్.

హమ్మయ్య అని వూపిరి పీల్చుకుని బయటపడ్డారు ముగ్గురూ.

ప్రభుదాస్ ఆలోచిస్తున్నాడు. సగం ఖాళీ చేసిన విస్కీగ్లాసు అలానే వుండిపోయింది.

అనుచరుడి స్వామిభక్తి శంకించడానికి వీలులేదు. అతని మీద తనకి పూర్తి విశ్వాసం వుంది. కాని అతను

వివరించిన సంఘటన మాత్రమే ఆ విధంగా జరిగిందంటే నమ్మశక్యంగా లేదు. అన్నిటికంటె తనకి ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం తన అనుచరుడు ఆ సంఘటనని వర్ణించి చెప్పిన తీరు. అంత అనర్గళంగా మాట్లాడ్డం అతనికిదే మొదటిసారి. అంతటి వాక్శక్తి అతనికి ఒక్కసారిగా ఎలా వచ్చింది? మాట్లాడుతున్నంతసేపూ అర్థ నిమీలిత నేత్రాలతో ఏదో దివ్య జగత్తులో విహరిస్తున్నట్టు కనబడ్డాడతను.

ఏమిటీ విచిత్రం?!

** ** **

ఉషోదయమయింది.

ప్రభుదాస్ నిద్రపోలేదు. అలాగే కుర్చీలో కూర్చుని వున్నాడు.

జ్యోతుల్లా వున్నాయ్ అతని కళ్ళు.

"ప్రభుదా...యిదిగో పేపరు వచ్చింది... చూడండి"

ప్రభుదాస్ పేపరందుకున్నాడు. మొదటి పేజీలోనే వుంది వార్త.

'దుండగుల అఘాయిత్యానికి బలైపోయిన బ్యాంకు మేనేజర్ కుటుంబం'—'గత రాత్రి నగర శివార్లలో వున్న... బ్యాంకులో కొందరు దుండగులు ప్రవేశించి అతి దారుణంగా యిద్దర్ని హత్య చేసిన విషాద సంఘటన ఒకటి తెలిసింది. పోలీసుల కథనం ప్రకారం ఈ హత్యలు రాత్రి రెండుగంటల ప్రాంతంలో జరిగి వుండవచ్చు. దుండగులు వెనుక కిటికీ ద్వారా బ్యాంకులో ప్రవేశించి మేడమీద గదిలో నిద్రపోతున్న బ్యాంకు మేనేజర్ భార్య శ్రీమతి సౌమ్యనీ, అతని కుమారుడు ప్రహ్లాద్‌నీ అతి ఘోరంగా పొట్టలో పొడిచి చంపారు. బ్యాంకు మేనేజర్ శ్రీ యశస్వి జాడ మాత్రం తెలీడం లేదు. అతన్ని దుండగులు ఎత్తుకుపోయి వుండొచ్చని పోలీసుల ఊహ. బ్యాంకులో సొమ్మేమీ పోలేదనీ, దుండగులు ఏ ఉద్దేశంతో ఈ హత్యలు చేసారో మాత్రం యింకా వివరాలు తెలీవనీ పోలీసులు చెప్పారు. హంతకుల ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు

## తరంగాలు

తనకు తనదైన దర్శన త్రాణలేక
స్వంత యనుభవాభి జ్ఞానశక్తి లేక
ఉన్న సిద్ధాంత మటునిటు యుక్తిమీర
చెప్ప రాద్ధాంత మదియేమి ప్రజనయగును.

—కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ

మొదలుపెట్టారు."

పేపరు చదివి టేబిల్‌మీద పడేశాడు ప్రభుదాస్. లేట్ సిటీ ఎడిషన్‌లో వచ్చిందీ వార్త. అప్పటికింకా యశస్వి జాడ తెలిసి వుండదు. బహుశా ఈ రోజు రేడియోలోగాని, ఈవినింగ్ ఎడిషన్స్‌లో గాని అతని గురించిన వార్తలేమైనా రావచ్చును.

కుర్చీలోంచి నీరసంగా లేచాడతను. రాత్రంతా నిద్ర లేని కారణంగా బాగా అలసిపోయి వున్నాడు. హాలు పక్కనే వున్న తన రూంలోకి వెళ్ళి మంచం మీద వాలిపోయాడు. మరుక్షణం గాఢ నిద్రలోకి జారి పోయాడు.

** ** **


"ప్రభుదా...ప్రభుదా..." అనుచరుడి కుదు పుతో ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు ప్రభుదాస్.

"ప్రభుదా... పీడకలేమైనా వచ్చిందా?" అతని అనుచరుడడిగాడు.

అయోమయంగా అతని వంక చూశాడు ప్రభుదాస్. అవును. తనకేదో పీడకల వచ్చింది... ఏమిటో గుర్తు రావడం లేదు... కాని నిద్దట్లో గట్టిగా కేక పెట్టినట్లు మాత్రం గుర్తు.

ప్రభుదాస్ వాచీ వంక చూసాడు.

ఏడుగంటలు.




గదిలో లైటు వెలుగుతూండడం బట్టి రాత్రి ఏడు గంటలయిందని గ్రహించుకున్నాడతను.

అబ్బ!

పన్నెండు గంటలు నిద్రపోయాడన్న మాట తను...అనుకున్నాడు.

"ఈవినింగ్ ఎడిషన్ వచ్చిందా?" బొంగురు పోయిన గొంతుతో అనుచరుణ్ణి అడిగాడు. మౌనంగా బయటికి వెళ్ళి పేపరు పట్టుకొచ్చి అందించాడతను. ప్రభుదాస్ ఊహించినట్టుగానే యశస్విని గురించి మరి కొన్ని వార్తలు పత్రికలో వచ్చాయి.

'అదృశ్యమైన బ్యాంకు మేనేజర్ తిరిగి ప్రత్యక్షం'—'గతరాత్రి బ్యాంకుపై జరిగిన దాడిలో దుండగుల చేత ఎత్తుకుపోబడ్డాడని భావించబడుతున్న బ్యాంకు మేనేజర్ శ్రీ యశస్వి నేటి ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో విచిత్రమయిన పరిస్థితుల్లో పోలీసుల కంట పడ్డారు. బ్యాంకులో జరిగిన దారుణ సంఘటన గురించి విన్న ఒక లారీ డ్రయివర్ పోలీస్ స్టేషనుకి వెళ్ళి రాత్రి నాలుగ్గంటల ప్రాంతంలో తాను లారీతో నగరంవైపు వస్తూండగా నగరానికి పది కిలోమీటర్ల దూరంలో హైవే మీద నైట్‌గౌన్ ధరించి వున్న ఒక వ్యక్తి ఒంటరిగా నడిచి వెళ్ళడం తన కంటబడిందనీ, అంత నిర్జనంగా వున్న ఆ ప్రదేశంలో ఆ వ్యక్తి అలా తారసపడ్డం తనకి చాలా ఆశ్చర్యం కలిగించిందనీ సమాచారం అందించాడు. లారీ డ్రయివర్ ద్వారా సమాచారం విన్న పోలీసులు శ్రీ యశస్విని వెదకడానికని జీపులో బయల్దేరారు. నగరం దాటాక దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరంలో హైవే మీద ఒంటరిగా నడచివెళ్తున్న శ్రీ యశస్వి వారికి కనిపించాడు. అతని దగ్గరకి వెళ్ళి జీపాపి అతన్ని జీపులో ఎక్కమని వారు అభ్యర్థించేరు. కాని అతను వాళ్ళ మాటలేవీ పట్టించుకోనట్టు వారి వైపేనా చూడకుండా ముందుకి సాగిపోతున్నాడు. చివరికి యిద్దరు పోలీసు లతన్ని భుజాలు పట్టుకుని జీపులో కూర్చోబెట్టారు. వారి చర్యకి శ్రీ యశస్వి ఏమీ ప్రతిఘటించలేదు. పోలీస్ స్టేషన్‌కి తీసుకు వచ్చాక శ్రీ యశస్విని ప్రశ్నించడానికి పోలీసులు ఎంత శ్రమపడినా ఫలితం కనబడ లేదు. శ్రీ యశస్వి పెదవి విప్పలేదు. అతని చూపులు ఎటో చూస్తున్నట్టుగా వున్నాయ్. చివరికి విసుగెత్తిన పోలీసులు శ్రీ యశస్విని గవర్నమెంట్ హాస్పిటల్లో చేర్చారు. అతన్ని పరీక్షించిన డాక్టర్లు బహుశా రాత్రి సంఘటన తర్వాత అతని మతిస్థిమితం తప్పి వుండవచ్చుననీ, కొన్నాళ్ళు పరిశీలించిన మీదట చికిత్స మొదలుపెడతామనీ చెప్పారు. ఇంతకీ హత్యలు ఎందుకు జరిగాయని విలేకర్లు ప్రశ్నించగా అదే అర్థం కావడం లేదని పోలీసులు సమాధానమిచ్చారు. శ్రీ యశస్విని గురించీ, శ్రీమతి సౌమ్యా యశస్విని గురించి తాము పూర్తి వివరాలు సేకరించామనీ, వారిద్దరికీ ఎవరూ శత్రువులు లేరనీ, యిద్దరూ చాలా నెమ్మదస్తులనీ, చిన్నప్పటినుంచి చదువన్నా, సంగీతమన్నా ఎక్కువగా శ్రద్ధ చూపించేవారనీ, ఎప్పుడూ ఎవరి జోలికీ పోయే మనస్తత్వం కాదనీ, తామింతవరకు సేకరించిన సమాచారం ద్వారా వెల్లడయిందని పోలీసులు చెప్పారు. అందువల్లనే యింతవరకూ హంతకులెవరవేది కనుక్కోలేక

పోయాముని వారు. చెప్పారు. ఏది ఏమైనా పట్టణంలోని ప్రజలందరూ ఈ సంఘటన పల్ల భయభ్రాంతులవు తున్నారు.'

పేపరు చదివి పక్కన పడేద్దామనుకుంటున్న ప్రభుదాస్ అదే పేజీలో యింకొకచోట పడ్డ చిన్న వార్త చూసి చటుక్కున ఆగాడు.

'యోగిగా అవతారమెత్తిన యశస్వి'—చిత్రమైన పరిస్థితుల్లో నిన్న రాత్రి అదృశ్యమై పోయి తిరిగి ఈ ఉదయం దర్శనమిచ్చిన బ్యాంకు మేనేజర్ శ్రీ యశస్వి వింత ప్రవర్తన గురించి నగరంలో ప్రజలు రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. తాను అమితంగా ప్రేమించే భార్య, కుమారుడు తన కళ్ళెదుటే దారుణంగా హత్య చేయబడడం చూసిన శ్రీ యశస్వి జీవితం మీద విరక్తి పుట్టి మౌనం వహించాడని కొందరంటూ వుంటే, అది కారణం కాదనీ శ్రీ యశస్వి రోజూ లలితా సహస్రం చేస్తాడనీ ఆ దేవి ప్రభావం వల్ల అతను యోగిగా మారిపోయాడనీ కొందరి వాదన.'

ప్రభుదాస్ పేపర్ని పక్కన పడేసి తిరిగి ఆలోచనలో మునిగిపోయాడు. పత్రికలో వచ్చిన కథనానికి తన అనుచరులు చెప్పిన కథనానికి చిన్న తేడా మాత్రమే వుంది. లారీ డ్రయివర్ పోలీసులకిచ్చిన సమాచారంలో కాంతిచక్రం వగైరా వివరాలేమీ లేవు. కాని తన అనుచరులు మాత్రం యశస్వి శిరస్సు వెనుక ఒక కాంతి చక్రాన్ని చూసినట్టు ఖచ్చితంగా చెబుతున్నారు.

ఎవర్ని నమ్మడం?

"ప్రభూ"

ప్రభుదాస్ తలెత్తి చూసాడు. గతరాత్రి తనతో మాట్లాడిన అనుచరుడు.

"అందరూ హాజరయ్యారు ప్రభూ" అతని పలుకుల్లో తన మీద చెక్కుచెదరని విశ్వాసం.

ప్రభుదాస నెమ్మదిగా లేచాడు. వాష్‌బేసిన్ దగ్గర మొహం కడుక్కుని టవల్‌తో తుడుచుకున్నాడు. మనస్సంతా ఏదో శూన్యంలా వుంది. అలా వుండడం తన జీవితంలో అదే మొదటిసారి.


హాల్లోకి వచ్చాడు.

అర్థవలయంలా నించుని వున్నారు అనుచరు లందరూ... మొత్తం యిరవైమంది. తను అనుమతి యివ్వాలే కాని క్షణాల మీద ఏ పనైనా చేసుకు రాగలరు వాళ్ళు. ప్రతి రోజు సాయంత్రం వచ్చి హాజరు వేయించుకోడం అక్కడి రివాజు.

ప్రభుదాస్ తన కుర్చీలో కూర్చున్నాడు.. టేబిల్ మీద విస్కీ సీసా గ్లాసూ రెడీగా వున్నాయ్.

"గుడ్ యీవెనింగ్ ప్రభుదా" అతను కుర్చీలో కూర్చున్నాక అభివాదం చేసారు వాళ్ళు. అది ఆ కుర్చీకున్న విశిష్టత.

ప్రభుదాస్ తలపంకించాడు. టేబిల్ సొరుగులాగి వంద రూపాయిల నోట్ల కట్టొకటి బయటికి తీసాడు. అది వాళ్ళవైపు విసిరాడు. ఒక అనుచరుడు ఒడుపుగా



'కుట్లు' పని

ఆడ పిల్లలకు మంచిదే
స్వెట్టర్లు అల్లడం నేర్చుకుంటే
అయితే మరీ మంచిది, ఆ సూదులు
సోఫాపై పడేసి మరువకుంటే

—భండారు పర్వతాలరావు


దోమల వల్ల మీ నిద్ర పాడవుతోందా?




ఓడోమాస్ రాయండి, హాయిగా నిద్ర పోండి.


ఇప్పుడు 100 గ్రా. ఎకానమీ ప్యాక్ లో కూడా దొరుకుతోంది.

BALSARA
ఓడోమాస్
దోమల పాలిట శత్రువు

CHAITRA-B BLS 546 TEL

# అంతర్నేత్రం

కారిడార్ కన్నాల్లోంచి
స్వీట్స్ సందుల్లోకి వొంగి
తొంగి చూస్తోన్న హోటేల్
కన్నె చెర ఏ ఊరిదైతే మాత్రమేం



శబ్దం లేదు శరీరం లేదు
శరీర కవోష్ణం లేదు
గాజు కంటే శీతలం
ముక్కలైన కళ్ళు ఒక్క మాటాడవు

అది ఉదయం
షాండెలేర్‌లోంచి సూర్యుడు

ఇంద్రధనుస్సులా బల్లమానవస్త్రం మీద
పర్చుకుని వేడు మార్మలేడ్ తాగుతున్నాడు

టోనీ ఫెర్నాండెజ్, చెప్తున్నా నెందుకైనా
నీ మంచికో ఆమె మానానికోగాని చూడు
201లో నిన్న చదివిన పేపర్లో చుట్టి
ఎవడైనా పెట్టాడేమో ఆ గాజు కళ్ళకి?

ఊత కొలనులోనా ఫ్లోరిస్టు గుచ్ఛాల్లోనా
మొసలి చర్మం వొయిలు ముసలి సంచీలోనా
వాలెంటీనా ఇటాలియన్ పియాగ్జాలోనా
భయంతో గజగజగ్గ లొణుకుతూన్న టీవీలోనా
ఎక్కడ పెట్టార్రా బాంబ్ బాబూ చంద్రా
టోనీ చూడ్రాదేవుడా
విగ్ వామ్ వాట్ల్లోనో సెలవు దినం
సత్రంలోనో
లిండ్‌బర్ లేక్ లాడ్జిలోనా మడత మంచం
తొడల్లోనో
నయితే నాకీ బాధలేక పోవును హాయిగా
సుష్మాస్తికల హిమక్రీముల్ని నాకుతుండే వాడిని

–'మో'

దాన్ని అందుకున్నాడు.

"ఇవాళకేం లేదు" ముక్తసరిగా అన్నాడు ప్రభుదాస్.

అనుచరులందరూ సలాం చేసి వెనక్కి తిరిగారు. వారిలో...

నిస్సంకోచంగా సాటి వ్యక్తుల ప్రాణాలు తియ్యగల హంతకులున్నారు. అతి లాఘవంగా బ్యాంకులకు బ్యాంకుల్నే దోచేయగల చోరాగ్రేసరులున్నారు.! ఎటువంటి పెద్దమనిషినైనా సరే ఉచ్చుపన్ని ముగ్గులోకి దింపి బ్లాక్‌మెయిల్ చెయ్యగల పచ్చి మోసగాళ్ళున్నారు! టూకీగా చెప్పాలంటే ఒక్క మానభంగం తప్పించి మరే నేరమైనా చెయ్యడానికి వెనుకాడని అత్యంత సమర్థులున్నారు!

అనుచరులందరూ నిష్క్రమించాక తిరిగి ఆలోచనలో మునిగిపోయాడు ప్రభుదాస్. అతని ఆలోచనలన్నీ యశస్వి చుట్టూ తిరుగుతున్నాయ్.

నగర శివార్లలో వుంది యశస్వి పనిచేస్తున్న బ్యాంకు. రెండంతస్తుల చిన్న బిల్డింగ్‌లో దిగువ వాటాలో బ్యాంకు, పై వాటాలో యశస్వి కుటుంబం అద్దె కుంటున్నారు. బ్యాంకుకి యింకా ఫోన్ కనెక్షన్ రాలేదు. మూడు కిలోమీటర్లు వెళ్తేగాని లేదు పోలీస్ స్టేషన్. బ్యాంకు చిన్నదే అయినా దగ్గర్లో కొన్ని ఫ్యాక్టరీలు వున్న కారణంగా నెలాఖరు రోజుల్లో ఎక్కువ మొత్తాలలో డబ్బు నిల్వ వుంటుంది. అందుకే ఆ బ్యాంకుని కొట్టాలని




పథకం వేశాదు ప్రభుదాస్. పథకం అమలుచెయ్యడం కోసం ముగ్గురు అనుచరుల్ని పంపాడు. యశస్వి గదిలో ప్రవేశించి అతన్ని బెదిరించి తాళాలు తీసుకుని బ్యాంకు దోచుకోవాలని అసలు ప్లాన్. కాని ప్లాన్ మొదట్నించీ బెడిసికొట్టింది. పథకం ప్రకారం యిద్దరు అనుచరులు చేతుల్లో కత్తులు పట్టుకుని ఒకరు యశస్వి భార్య దగ్గరా, మరొకడు కొడుకు ప్రహ్లాద్ దగ్గరా నిలుచున్నారు. మూడో అనుచరుడు చేతిలో స్టీల్‌బార్ పట్టుకుని యశస్విని నిద్రలేపాడు. తాళాలెక్కడున్నాయో చెప్పమనీ లేకపోతే భార్యాపిల్లల ప్రాణాలు పోగొట్టుకోవలసి వస్తుందనీ చెప్పాడు. ఈ అలజడికి యశస్వి భార్య, కొడుకు నిద్ర లేచారు. యశస్వి భార్య సౌమ్య దుండగులేం చేసినా సరే తాళాలు మాత్రం యివ్వొద్దని భర్తని హెచ్చరించింది. అంతేకాకుండా తప్పించుకునే ప్రయత్నం కూడా చేసింది. దాంతో రెచ్చిపోయిన తన అనుచరుడు ఆమెని వెంటనే కత్తితో పొడిచాడు. ఆ దృశ్యం చూసిన యశస్వి కొడుకు... పదేళ్ళ వాడు... చివ్వున పక్కమీంచి దుమికి వాళ్ళని ఎదుర్కోబోయాడు. ఫలితం... అతనికి రెండువైపుల నించి కత్తిపోట్లు తగిలాయి. నేలకొరుగుతున్న కొడుకుని చూసి ఆవేదనతో యశస్వి ఒక్క ఉదుటున పక్కమీంచి లేవబోయాడు. అంతే! మూడో అనుచరుడు తన చేతిలో వున్న స్టీల్‌బార్‌తో అతని తలమీద గట్టిగా బాదాడు. ఆ దెబ్బకి యశస్వి కిందపడిపోయాడు. అతను కూడా చనిపోయాడనుకున్నారు ముగ్గురూ... కాని అంతలో ఎవరూ ఊహించని ఈ పరిణామం సంభవించింది."

సీసాలో విస్కీ గ్లాసులో వంపుకున్నాడు ప్రభుదాస్. అయినా తాగ బుద్ధవలేదు. కుర్చీలోంచి లేచి హాలులో పచార్లు చేయసాగాడు.

చాలా సింపిల్‌గా ముగిసిపోతుందనుకున్న ఈ వ్యవహారం మొత్తానికి ఫెయిలయిపోయింది. దానికి తోడు యిదో వింత పరిణామం.

ఎవరీ యశస్వి? అతని శిరస్సు వెనక తన అనుచరులకి కన్పించిన కాంతి చక్రం ఏమిటి? అందరికీ ఎందుకు కనబడ్డం లేదది? అతను యోగిగా మారినట్లు ప్రజలకెలా తెలిసింది?

"ప్ర...భూ"

ఆలోచనల్లోంచీ తేరుకుని పక్కకి చూశాడు ప్రభుదాస్. తన అనుచరుడు. అతని చేతిలో కారియర్.

రాత్రి పదయిందన్న మాట.

ప్రభుదాస్ తలవిదిలించుకున్నాడు. తను అనవసరంగా బుర్ర పాడు చేసుకుంటున్నాడు... ఈ విషయం గురించి పదే పదే ఆలోచిస్తూ, యశస్వి ఎలాపోతే తనకేం? తన ముందు కార్యక్రమమేమిటో తను చూసుకోవాలి.

ప్రభుదాస్ గదివైపు నడిచాడు. అనుచరుడు అతన్ని అనుసరించాడు.

మిగతా పైవారం